


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 28 | జూలై | 2023 | పేజీలు : 10


# వరద బీభత్సం



## ముంచెత్తిన గోదావరి, మున్నేరు
## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు
## కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో భయానక వాతావరణం
## నిండిన పాలేరు, వైరా ప్రాజెక్టులు

**ఖమ్మం, జూలై 27(మనం బ్యూరో) :** రెండు రోజులుగా కురిసిన వానకు గురువారం వరద భీభత్సం సృష్టించింది. భద్రాచలం వద్ద గోదావరి పోటెత్తింది. దీంతో పలు కాలనీల్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఖమ్మం వద్ద మున్నేరు ఉధృతంగా ప్రవహించడంతో సరిహద్దు కాలనీలు జలమమయ్యాయి. కరకగూడెం, ఆళ్లపల్లి మండలల్లో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం పెద్దగా వాన లేకపోవడంతో కాస్త ఉపశమనం కలిగింది. లేకుంటే ఇంకా గోదావరి ఉధృతంగా ప్రవహించేది...

## ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలి
### మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
### అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు
### వరద ఉధృతిని పర్యవేక్షించిన మంత్రి

**భద్రాచలం, జూలై 27(మనం న్యూస్) :** జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులకు పలు ఆదేశాలు ఇస్తున్నారు. ప్రకృతి వైపరిత్యాలు అడ్డుకోలేం కానీ నష్టాన్ని నివారించగలం అంటూ జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి అధికారులను సైతం ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ ప్రాణనష్టం జరగకుండా పరిస్థితులు చక్కదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు ఒక పక్క, వివిధ ప్రాజెక్టులు నుండి వస్తున్న ఇన్ ఫ్లో తో భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తిందని మంత్రి అన్నారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, పంచాయితీ 2లో..

# శెభాష్ పువ్వాడ



- అధికారులను అప్రమత్తం చేస్తూ...
- ప్రజలకు భరోసా కల్పిస్తూ...
- భద్రాచలం, ఖమ్మంలో ముంపు ప్రాంతాల పర్యటన
- సహాయక చర్యలు ముమ్మరం
- రాత్రి వేళలోనూ బాధితులతోనే...
- స్వయంగా భోజనం వడ్డించిన మంత్రి

**ఖమ్మం, జూలై 27(మనం న్యూస్) :** ఒక పక్క ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు...మరో పక్క పోటెత్తిన గోదావరి... రెండు ప్రాంతాల్లోనూ ముంపు ప్రాంతాల దర్శనం. అయినా నిబ్బరం కోల్పోలేదు. ఆత్మస్థయిర్యంతో ముందడుగు వేసి ముంపు బాధితుల్లో భరోసా కల్పించారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. అటు అధికారులను సమన్వయం చేసుకుంటూ రెండు చోట్లా బాధితులకు అండగా నిలిచారు. గురువారం రాత్రి వరకు వరద సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా 2లో..

# వరద వీక్షకులను కట్టడి చేయండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- నిరంతర పర్యవేక్షణలో అధికార యంత్రాంగం
- ఏ ఆపదనైనా ఎదుర్కుంటాం

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మనం ప్రతినిధి) :** ముసురు కమ్ముకున్న సమయాల్లో పృకృతి ఆరాధకులు, వరద ప్రాంతాలను సందర్శించాలనే అభిలాష ఉండడం సబబే ఐనప్పటికీ, ప్రస్తుతం జిల్లాలో వరద విలయతాండవం చేస్తున్న సందర్భంలో, కాజ్ వేలు, జలాశయాల వీక్షణకు ప్రజలు రాకుండా నియంత్రణ చేసేందుకు పటిష్ట భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. జిల్లాలో నెలకొన్న గోదావరి వరదల నేపథ్యంలో, నిరంతర పర్యవేక్షణలో ఉన్న కలెక్టర్ ప్రియాంక గురువారం మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులపై, అధికార యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. కాజ్ వేలు, జలాశయాల వద్ద పటిష్ట భద్రత, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు, రోడ్లపై నీరు చేరిన ప్రాంతాల్లో రవాణా నియంత్రణకు బారీకేడింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, సెక్టోరియల్,



మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2లో..

# వరద ప్రాంతాలను పరిశీలించిన ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్

**మధిర,జులై27(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాలకు వరద ముంపుకు గురి అవ్వకుండా ప్రమాదాల చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్ తెలియజేశారు. గురువారం మండలంలోని అనేక ప్రమాదకర ప్రాంతాలను మండల పరిషత్ అధ్యక్షురాలు మెండెం లలిత , తహసీల్దార్ కృష్ణ లతో కలిసి ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ పరిశీలించారు. ఇల్లూరు బ్రిడ్జి వద్ద వర్షం లో భాగంగా వరద నీరు పొలాల్లోకి వెళ్లకుండా బిజీ కి అదనపుత్ర ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి రాజేష్ కి



సూచించారు. వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్న సమయంలో ప్రజలు బయటికి రావద్దని వారు సూచించారు.

# మణిపూర్ ఘటనపై పాస్టర్ల నిరసన

**కారేపల్లి, జూలై27 (మనం న్యూస్);**మణిపూర్ లో చోటుచేసుకున్న ఘటనలకు నిరసనగా సింగరేణి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం బెరాక్ అపోస్తలిక చర్చి ఆవరణలో నల్ల బ్యాడ్జీలతో సింగరేణి మండల పాస్టర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి మండల పాస్టర్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు తన్నీరు మధుసూదన్ రావు మాట్లాడుతూ ఏ మతం కూడా మనుషులను చంపమని చెప్పలేదని మతతత్వం తలకెక్కిన కొంతమంది చేస్తున్న ఆగడాలకు అమాయకులైన ప్రజలు, మహిళలు తమ విలువైన మానప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ఇష్టారీతిన చర్చిలపైన దాడి చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా మతోన్మాదులు ప్రవర్తించడం తగదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు స్పందించి మణిపూర్ ధమనకాండను ఆపాలని శాంతియుతంగా సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. అంతకుముందు మణిపూర్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి



చేకూరాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు సైమన్ పీటర్, కార్యదర్శి సాలెం రాజ్, గౌరవ సలహాదారు ప్రేమ్ సాగర్, పాస్టర్లు పాలరాజ్, జాన్ ప్రకాష్, స్టీఫెన్ పాల్, విలియం కేరి, జై రాజ్, లాజ్ రస్, ఉపేందర్, నవీన్, అఖిల్, ఎస్తేర్ జోయల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకోండి : ఏఓ



**కారేపల్లి, జూలై 27 (మనం న్యూస్) :** సింగరేణి మండలం పరిధిలోని నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన వారు రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే ఉమామహేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ 2023 వ సంవత్సరం కోసం కొత్తగా రెవిన్యూ, పోడు పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన 1889 మంది రైతులు తమ వివరాలను రైతు బీమా కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 1618 మంది రైతులు మాత్రమే రైతు బీమా కోసం నమోదు చేసుకున్నారని మిగిలిన వారందరూ ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. మండల పరిధిలోని మాణిక్యారం క్లస్టర్లు రేలకాలపల్లిలో 190, పాటిమీద గుంపు 42, మాణిక్యరం 28, ఉసిరికాయలపల్లి, సింగరేణి, గేటు రేలకాయలపల్లి ఇద్దరు మాదారం, పేరుపల్లి ఒక్కరు చొప్పున రైతు బీమా కోసం నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతు బీమా ద్వారా అనుకోని ప్రమాదం జరిగితే రైతుల కుటుంబానికి ఆర్థిక భరోసా అందుతుందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. రైతు బీమా నమోదు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకి ఐదు లక్షల వరకు వర్తిస్తుందని పేర్కొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో గొల్లపూడి వృద్ధాశ్రమానికి మంచాలు వితరణ

**వైరా, జూ లై 27(మనం న్యూస్) :** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ ఉండ్రు వరలక్ష్మి అద్వర్యం లో జి.యం.టి. కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు అమ్మ ఉండ్రు అమ్మాజీ వర్ధంతి సందర్బంగా గొల్లపూడి వృధాశ్రమం నందు వృదులకు 10,000/- రూపాయలు విలువ గల మంచం పరుపు వితరణ మరియు వృద్దులకు అన్నదానం ఫ్రూట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో పీ.డీ.జీ. డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వారి అమ్మగారి కి నివాళ్ళు అర్పించి ఇలా తన అమ్మ వయసు గల వృద్దులు కు సహాయం చేయచటం చాల మంచి పరిణయం అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆర్సీ. లగడపాటి ప్రభాకరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ వయ్యురు రామకృష్ణ జాల మహాలక్ష్మి మరియు నిర్వాహకులు పాల్గొన్నారు






## పణితి రత్తమ్మ దశదినకర్మకు హాజరైన పువ్వాళ్ళ

**వైరా, జూలై 27(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి నందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫణితి రత్తమ్మ.దశదినకర్మకు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోతు విజయభాయి, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మాజీరాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రాందాస్ నాయక్, దార్నా రాజశేఖర్, పణితి సైదులు, పణితి ఉషారాణి, పంది సైదులు, మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, దాసరి డానియల్, ఏదునూరి సీతారాములు, పోలా శ్రీనివాసరావు, దార్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శెభాష్ పువ్వాడ...

(మొదటిపేజీ తరువాయి)
కురుస్తున్న వర్షాలకు అటు గోదావరికి, ఇటు మున్నేరుకు వరద నీరు పోటెత్తింది. గురువారం ఉదయమే మున్నేరును పరిశీలించి పువ్వాడ కలెక్టర్‌తో గౌతమ్‌కు సలహాలు ఇస్తూ పరిస్థితిని చక్కదిద్దారు. అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాలైన వెంకటేశ్వర నగర్, మోతీనగర్, బొక్కలగడ్డ, జలగం నగర్, ఊఇఐ, దానవాయిగూడెం ప్రజలను పూర్తి స్థాయిలో పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు.ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తుందని, ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం నయాబజార్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలు వెళ్లాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న కల్వర్టుల వద్ద ప్రవాహం అధికమైన చోట ప్రజలు నేరుగా రాకపోకలు జరపకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ను విష్ణు ఎస్.వారియర్ ను ఆదేశించారు. ప్రమాదానికి ఆస్కారం వుండి, అవసరమున్నచోట రహదారిని మూసివేయాలని, రాకపోకలు జరపకుండా భద్రత ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం భద్రాచలం పయనమై వెళ్లారు. అక్కడ కలెక్టర్‌తో కలిసి గోదావరి పరిస్థితిని పరిశీలించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పునరా వాస కేంద్రాలకు బాధితులకు తరలించేందుకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఎక్కడికక్కడ వరద సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ విధంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టమూ వాట్లికుండా చూశారు. అనంతరం ఖమ్మం చేరుకుని మున్నేరు ముంపు కాలనీల్లో పర్యటించారు. స్వయంగా వరద నీటిలోనే బాధితుల ఇళ్లకు వెళ్లారు. భరోసా కల్పించారు. రాత్రి వేళ పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ధైర్యం చెబుతూ స్వయంగా భోజనం వడ్డించారు. ఒకే రోజు అటు భద్రాచలంలోనూ, ఇటు ఖమ్మంలోనూ వరదలను పరిశీలించి అధికారులకు ఆదేశాలిస్తూ సమన్వయం చేసుకుంటూ వరద సహాయక చర్యలు చేపట్టిన మంత్రి పువ్వాడ కృషిని జిల్లాలోని పలువురు ప్రశంసించారు.

# ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)
రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య శాఖల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందిని నిత్యం అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. ప్రజలు బయటకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వినీత్ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్, ఇరిగేషన్ అధికారులందరు ముంపు ప్రాంతాల్లోనే ఉండి పరిస్థితులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో ప్రస్తుతం కొనసాగుతున్న పునరావాస కేంద్రాలకు అదనంగా పరిస్థితిలను బట్టి అదనపు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉందని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, అందుకు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, వరద సహాయక చర్యల ప్రత్యేక అధికారి అనుదీప్, ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద వీక్షకులను కట్టడి చేయండి

(మొదటిపేజీ తరువాయి)
శిధిలావస్థలో ఉన్న గృహాల నుండి ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్ళు కూలే ప్రమాదం ఉన్నందున తొలగింపుకు నోటీస్ లు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గోదావరికి ఎగువ నుండి వరద వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ స్థాయి నుండి ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. చెరువులు నిండుకున్నాయని పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.వరద వచ్చిన తదుపరి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం ఇబ్బంది అవుతుందని, అంత వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు.అంతకు ముందు పాల్వంచ మాండలం నారాగం వద్ద కిన్నెరసాని వంతెన. పరిశీలించారు. అక్కడి నుండి భద్రాచలం వస్తూ మార్గ మద్యలోనే టెలి కాన్ఫరెన్సు నుర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.రానున్న సమయం కీలకం ...రానున్న రెండు రోజులు జిల్లాకు భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఈ రెండు రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయపు కంట్రోల్ రూముకు కానీ 08744-241950, 9392919743 వాట్సప్ నంబర్ కు మెసేజ్ లేదా వీడియో పంపాలని చెప్పారు. అలాగే కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో 9392919750, భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో 08743-232444, వాట్స్ ప్ నంబర్ 7981219425 లకు మెసేజి లేదా వీడియో పంపాలని చెప్పారు.24 గంటలు పని చేయు విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామని ప్రజలు అత్యవస సేవలకు కాల్ చేయాలని సూచించారు.

# రైతుల హృదయాలలో మోడీది చిరస్థానం

## బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, జూలై 27(మనం న్యూస్) :** నరేంద్ర మోడీ రైతుల ప్రధానిగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా 1,25,000 ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేసే కార్యక్రమంలో భాగంగా రాజస్థాన్ రాష్ట్రం సికిర్ నుండి వర్చువల్ పద్ధతి ద్వారా రైతులను ఉద్దేశించి ప్రధాని చేసిన ప్రసంగాన్ని దమ్మాయిగూడెం కిసాన్ సమృద్ధి కేంద్రంలో రైతులతో కలిసి కొండపల్లి శ్రీధర్ రెడ్డి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియా కొరత నుండి కాపాడటం కోసం గతంలో వేప పూత తో కూడిన యూరియాను అందుబాటులోకి తెచ్చిన మోడీ ఈ రోజున సల్ఫర్ పూతతో కూడిన యూరియాను అందుబాటులోకి తేవడం శుభ సూచికమన్నారు. సల్ఫర్ కోటెడ్ యూరియా వలన భూమికి మరింత పోషకాలు లభించి రాబోయే రోజుల్లో యూరియా వినియోగం తగ్గనున్నది అన్నారు. ఇదే వేదిక నుండి గౌరవ ప్రధాని 14వ విడత కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా నిధులను విడుదల చేయడం ఆనందదాయకమైన విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో కిసాన్ సమ్మన్ సమృద్ధి కేంద్రాలు రైతులకు మరింత చేరువై భూసార పరీక్షలు నిర్వహించుకొనుట కోసం రైతు సంక్షేమ పథకాలను రైతులకు ఉపయోగించుకునే



విధంగా వేదికగా మారనున్నాయన్నారు. రాబోయే రోజుల్లో రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకొని సంఘటితంగా రైతులు ఆర్థికంగా బలపడాలని శ్రీధర్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో నిర్వహించిన ఈ రైతు సమ్మేళనంలో వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, కంపెనీ బాధ్యులు పని కుమార్ మధుసూదన్ రావు, రామారావు, అన్నదాత ఆగ్రోస్ జనరల్ మర్చంట్స్ సమృద్ధి కేంద్రం నిర్వాహకులు రమణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేంద్ర రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, మండల నాయకులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పొంచియున్న ప్రమాదం

### సిబ్బందిని అప్రమత్తం చేసిన...సర్పంచ్

**తిరుమలాయపాలెం, జూలై 27 (మనం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగి పొర్లాటంతో మండలంలోని మేడిదపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బావానమ్మ గుడి దగ్గర వాగు ఎగువన కురుస్తున్న వర్షాలకు సుబ్లేడ్ చెరువు పై వరద ఉధృతి పడడంతో చెరువు మ త్తడి తొక్కింది. మేడిదపల్లి సుబ్లేడ్ మధ్య ఉన్న భవనమ్మ గుడి వాగు కల్వర్టు పై నుండి వరద ఉదృతంగా ప్రవచడంతో గమనించిన మేడిదపల్లి సర్పంచ్ బండ్ల విజయ సురేష్ పంచాయతీ కార్యదర్శి సాలే ఉపేందర్ ప్రమాదం పొంచి ఉందని తెలిసి వెంటనే పై అధికారులకు తెలియజేసి సహాయక చర్యలు చేపట్టారు.



గ్రామపంచాయతీ ఊరి బయట ట్రాక్టర్ను అడ్డంగా పెట్టి వాహనదారులను వాగు దాటకుండా పర్యవేక్షించారు. సమీప గ్రామాల ప్రజలకు మేడిదపల్లి వద్ద ఉన్న వాగు ఉధృతంగా వస్తుందని వాహనదారులను తిరిగి వెళ్లాలని సూచనలు ఇచ్చారు దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు వేరే మార్గం ద్వారా వారి గమ్య స్థానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా వారి ప్రాంతాలకు నివాసాలకు వెళ్లారని వారు సూచించారు. బంగాళాఖాతంలో అల్పపీడనంతో పాటు ఉపరితల అవర్తంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో తెలంగాణ ప్రభుత్వం భారీ వర్షాలు కారణంగా అవసరం ఉంటే తప్ప ప్రజలు ఇండ్లలో నుంచి బయటికి రావద్దని సూచనలు మేరకు సహాయక చర్యలతో పాటు ప్రజలను

# వర్షం బాధితులకు తక్షణ సహాయం అందించాలి

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా

**కారేపల్లి, జూలై 27 (మనం న్యూస్):** భారీ వర్షాలు జిల్లా వ్యాప్తంగా ప్రజానీకాన్ని అతులాకుతలం చేశాయని, వర్షబాధితులను యుద్ధప్రాతిపధికన ఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్లో సీనియర్ నాయకులు దాసరి మల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై తీవ్రంగా ఉందన్నారు. కాలనీలు నీటిలో మునిగి పేదలు నిరాశ్రయులయ్యారన్నారు. కొన్ని గ్రామాల్లో ఇండ్లు కూలి పోయి అవస్థలు పడుతున్నారని వారికి వెంటనే తక్షణ సాయం రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు కూలిన వారికి డబల్ ఇండ్లు కట్టించిఇవ్వాలని రైతులు విత్తనాలు ఇవ్వాలన్నారు.రైతులు వేసిన పంటలు వర్షం దెబ్బకు పూర్తి దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన మిర్చినారు వర్షాలకు కొట్టుక పోయిందని, పత్తి మునిగిందన్నారు. అధికారులను తక్షణ రంగంలోకి దింపి నష్టంపై సర్వే చేసి ఆదుకోవటానికి ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో మతోన్మాద రగడలకు బీజేపీ ఆజ్యం పోస్తుందన్నారు. మణిపూర్లో విధ్వంసకాండ బీజేపీ కనుసన్నలలోనే జరిగిందన్నారు. మణిపూర్



దిగ్భాంధికర ఘటనలు 70 రోజులుగా ప్రపంచానికి తెలియనీయకుండా సమాచార వ్యవస్థలను కట్టడి చేసి మోడీ ప్రపంచయాత్రలు చేసి వచ్చారని ఎద్దేవా చేశారు. మణిపూర్లో జరిగిన ఘటనలపై ప్రధాని మోడీ పశ్చాతాపం ప్రకటించక పోగా నిసిగ్గుగా ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : కాంగ్రెస్

**కూసుమంచి, జూలై 27 (మనం న్యూస్):** వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హాఫీజుద్దీన్ పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా, చెరువులు వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో, వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, వివిధ గ్రామాలకు వెళుతున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, మహిళలు ,పిల్లలు ,వాగులు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ అంచనా మేరకు ఇంకా రెండు నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని తెలిపారు. చెరువుల లోతట్టు గ్రామాల ప్రజలు నిత్యం అప్రమత్తంగా..ఉండాలని కోరారు.. అలాగే వర్షాలు తగ్గుముఖం పట్టాక సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని, వాటిద్వారా కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.



# గుగులోతు వీరన్నని పరామర్శించిన రాయల

**తిరుమలాయపాలెం, జూలై 27 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గుగులోతు చామ్ ప్లీ చిత్ర పటానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పోట్ల కిరణ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి హనుమంత్ రెడ్డి మెట్టు మంగయ్య నరసయ్య నాగయ్య రవి సాయిరెడ్డి ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జిమోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# రాజారాం, ఏలూవరిగూడెం గ్రామాల్లో రాయల పర్యటన

**తిరుమలాయపాలెం, జూలై 27 (మనం న్యూస్):** మండలం లోని రాజారాం, ఏలూవరి గూడెం గ్రామాలలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గురువారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం లో వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని రాయల నాగేశ్వరరావు విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో ప్రజలకు వివరించారు .కేసీఆర్ ను గద్దె దింపడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని,500 రూపాయలు కే గ్యాస్ ఇస్తామని ఆయన తెలిపారు.



# ఆకేరు పరిసర ప్రాంతాలను సందర్శించిన ఎంపీపీ

**తిరుమలాయపాలెం, జూలై 27 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం: మండల పరిధిలోని అకేరు పరిసర గ్రామాలైన తిప్పారెడ్డీ గూడెం, రాకాసితండ, అజ్మీరతండ, పడమటి తండ, రావిచెట్టుతండ, హైదర్సాయిపేట గ్రామంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పర్యటించారు. అదే విధంగా పాలేరు పరిసర ప్రాంతాలైన పాలేరు, ముజాహిద్ పూరం,సోలిపూరం,జుపేడ, బచ్చోడు,బీరోలు,సుబ్లేడు,గ్రామాల్లోపర్యటించి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ మాట్లాడుతూ ప్రజలు భారి వర్షాలు సంభవిస్తున్న వేళ జాగ్రత్తగా ఉంటూ వాతావరణ శాఖ పూర్తి సూచనలను పాటించాలని కోరారు. ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా విద్యుత్ శాఖ అధికారులకు సంప్రదించాలని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు వారి గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అంటురోగాలను కలుగకుండా వైద్యశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలు పలు సూచనలు ప్రజలకు ఇవ్వాలని, ప్రజలు ఇంటీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ అన్నారు.



# రైతులకు ఖాతాలో కిసాన్ సమ్మాన్ నిధులు

**మధిర, జూలై27(మనం న్యూస్)**:రాజస్థాన్ లో ప్రధాని నరేంద్రమోడీ రైతులకు కిసాన్ సమృద్ధి కేంద్రాలు, కిసాన్ సమ్మాన్ నిది డబ్బులు, బ్యాంక్ ఖాతాలో వేసి,సల్ఫర్ కోటింగ్ కల్గిన యూరియా తో పాటు మెడికల్ కాలేజ్ లను వర్చువల్ గా ప్రారంభించిన సందర్భంగా మధిరలో ధరణి మెన్యూర్స్ జనరల్ మర్చేంట్స్ కటకం రాంబాబు (ఎరువుల )షాప్ నందు ఏర్పాటు చేసిన టివి స్క్రీన్ నుండి మోడీ లైవ్ ప్రోగ్రామ్ ను రైతులతో కలసి విక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతు దేశవ్యాప్తంగా రైతులకు ఎరువులను సబ్సిడీ ద్వారా తక్కువ ధరలకే అందిస్తూ పంట పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 6000 రూపాయలు అందిస్తూ ప్రతి రైతుకు దాదాపుగా 24000/ రూ పైగా అందిస్తున్న ప్రధాని మోడీ గార్కి ధన్యవాదములు తెల్పుతూ, రాబోవు రోజుల్లాలో బీజేపీ పార్టీ కి మోడీ రైతులందరు మద్దతుగా నిలవాలని కోరుతున్నాం అని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి, పెరుమాళ్ళపల్లి విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ, మరియు మండల్ అధ్యక్షులు



పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కొనా నరసింహారావు, సీనియర్ నాయకులు డివియన్ సోమేశ్వరావు, కొప్పురావూరి రామ యోగేశ్వరావు, మర్యకట్ల స్వర్ణకర్,యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిని నాగభూషణం, దళిత మోర్చా అధికారప్రతినిధికనపర్తి ప్రకాష్, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహనరావు, మాదిరాజ్ సాయిరామ్, ప్రధాన కార్యదర్శులు, పగడాల నాగేంద్రబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గరిడేపల్లి వేణు,యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము,ఏలూరి కృష్ణారావు, రామకృష్ణ, రవిచంద్,మేడిద రమేష్, పింజారి ఖాజామియా, ములుగు వెంకటాచారి, రైతులు షాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీవర్షంతో పొంగి పొర్లుతున్న వాగులు

### – రాకపోకలకు అంతరాయం – ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు

**ఏన్కూరు, జూలై 27(మనం న్యూస్)**: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని జన్నారం, రాయమాదారం, ఆరికాయలపాడు గ్రామాల్లోని వాగులు పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని రామాలయం వెనుక వీధిలో చెరువును తలపించేలా భారీ స్థాయిలో నీరు నిలవడంతో స్థానిక తహసీల్దార్ ముజాహిద్ అర్ధరాత్రి పరిశీలించి, వరద తొలగింపుకు చర్యలు చేపట్టారు. ఆరికాయలపాడు-గద్దలగూడెం మధ్యగల నిమ్మ వాగు పొంగి ప్రవహించడంతో గురువారం తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో బయ్యారపు అశోక్ వరద ఉధృతిని పరిశీలించి, తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. జన్నారం-అంజనాపురం గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఏన్కూరు-పల్లిపాడు రహదారిని మూసివేశారు. రాయమాదారం గ్రామంలో వాగు పొంగడంతో సమీపంలోని లిఫ్టును నీరు చుట్టుముట్టింది. పలుచోట్ల చెక్ డ్యాములు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాల్లో పొలాల్లోకి నీరు చేరి పత్తి మొక్కలు నీట మునిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల అధికారులు





పటిష్ట చర్యలు చేపట్టారు.

# శాంతించిన వరుణుడు

### -- పొంగి పొరలుతున్న చెరువులు
### -- చేపల వేటలో ప్రజలు

**కారేపల్లి, జూలై27 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా రెండు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం గురువారం ఆగిపోవడంతో మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎడతెరిపిలేని వర్షాలకు మండలంలోని అన్ని చెరువులు అలుగులు పోశాయి. తొడిదలగూడెం చెరువు



అలుగుపోవడంతో పరిసర ప్రాంత గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పేరుపల్లి వద్ద బుగ్గ వాగు లో లెవెల్ వంతెన పైనుంచి ఉధృతంగా ప్రవహించడంతో పేరుపల్లి మీదుగా మాదారం ఇతర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుగ్గ వాగు సమీపంలోని డబల్ బెడ్ రూమ్ లోకి నీళ్లు చేరాయి. కారేపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల ఆవరణలో కొంతమేర వరద నీరు చేరుకుంది. కారేపల్లి ఇల్లందు ప్రధాన రహదారి లో లెవెల్ వంతెన పైన ఉధృతంగా నీరు ప్రవహించడంతో పోలీస్ శాఖ అప్రమత్తమై రాకపోకలు నిలిపివేసింది. అంతకుముందే వాగు దాటి ఎందుకు యత్నించిన ఒక యువకుడి ద్విచక్ర వాహనం కొట్టుకొని పోయినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఉధృతంగా ఎడతెరిపి లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లోని పలు ఇళ్లకు వరద పోటెత్తింది. కారేపల్లి ఎస్త్స పుష్పాల రామారావు నిరంతరం పర్యవేక్షిస్తూ వరద పై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఎటువంటి నష్టం చేకూరకుండా చర్యలు తీసుకున్నారు. సింగరేణి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అధికారులను అప్రమత్తం చేసి వర్షం పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు. వరద ఉధృతికి కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోని రైల్వే ప్రహరీ కూలిపోవడంతో రైల్వే నివాస సముదాయంలోకి లోకి నీరు చేరింది. కారేపల్లి పెద్ద చెరువు అలుగుపై నుండి కారణంతో నీటి ఉధృతికి మత్స్యకారులు ఏర్పాటుచేసిన చేప వలలు కొట్టుకొని పోవడంతో సుమారు ఐదు టన్నుల చేపలు వరదల్లో కొట్టుకొని పోయాయని సింగరేణి మత్స్యశాఖ సభ్యులు పేర్కొన్నారు. సింగరేణి పెద్ద చెరువుకు రెండు అడుగులు ఉన్నాయని, తులసి తండా వైపు ఉన్న అలుగు ఆక్రమణకు గురి కావడంతో చెరువులోకి చేరిన వరద నీరు పోటెత్తి చేపలు కొట్టుకుపోయాయని దీనిపై అధికారులు స్పందించి యధావిధిగా చేసి పునర్ధరించాలని కోరారు. కాగా చెరువులోని వరద నీరు సమీప కాలువలకు ప్రవహించడంతో ప్రజలు చేపలు పట్టారు.

# ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తికి మల్లునందిని నివాళి

**మధిర, జూలై 27(మనం న్యూస్)**: మధిర పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తి దశ దిన ఖర్మలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్



చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా హనుమంతరావు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, టీవీ రెడ్డి, బిట్రా ఉద్దండయ్య, షేక్ బాజీ, నాగబోయిన రామారావు, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

**ఎర్రుపాలెం, జులై 27 ( మనం న్యూస్)**: భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగావర్ధంతి వేడుకలను స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష , మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి భీమవరం ఎంపిటీసీ సంక్రాంతి కృష్ణారావు ఎంపిటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు ,కంద్రిక సర్పంచ్ భూక్య నాగమణి రాము , యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవికుమార్ , భీమవరం గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు బాబు ,కర్నాటి శ్రీనివాస్ రెడ్డి , మందడు వెంకటేశ్వరరావు, ఎర్రుపాలెం టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నం రాము, కార్యదర్శి షేక్ హుస్సేన్ ,మహిళా మండల అధ్యక్షురాలు పులి శిరీష , మండల రైతు కమిటీ నాయకులు కత్తి రవి , మైనార్టీ నాయకులు షేక్ ఇమాంస , తురాబ , షేక్ బాబుషా , మండల కమిటీ సభ్యులు పల్లె కంటి సుబ్బయ్య, చావా రామకృష్ణ ,సుధీర్, దేవరకొండ ప్రభాకర్ , మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి ప్రభాకర్ రావు , పద్మ , విఘ్నేశ్వరి , గౌరరాజు రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన

**ఏన్కూరు, జూలై 27(మనం న్యూస్)**: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మండల వైద్యాధికారి రాములు ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి



చికిత్స సూపర్ వైజర్ వై.సురేష్ మాట్లాడుతూ.. టీబీ వ్యాధిపై ఎవరూ ఎటువంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని, టిబి వ్యాధి అనేది పూర్తిగా తగ్గిపోయే జబ్బు అని, టిబి వ్యాధికి సంబంధించిన పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్షాకాల సీజన్ కావడంతో మీ పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 57 రకాల వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమణ, ఆశా కార్యకర్త భవాని పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**వైరా, జూలై 27(మనం న్యూస్)**: ప్రకృతిలోని పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని వ్యర్థ పదార్థాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి అందజేయాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, జిల్లా యఫ్ డబ్ల్యూసీ.వైస్ కోఆర్డినేటర్, ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తెలియజేసినారు. పియంసిసి గోలి అమరేందర్ రెడ్డి వన్ మల్టిపుల్ వన్ యాక్టివిటీ పిలుపుమేరకు స్థానిక సాయిబాబా గుడి రోడ్డు నందు లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో



మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కొల్ల రాంబాబు, మున్సిపల్ సిబ్బంది శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మూన్నాళ్ల ముచ్చటేనా..? నిండుదనం

**కల్లూరు, జూలై 27 (మనం న్యూస్):** గత వారం రోజులుగా కురుస్తున్న వానలకు తన పూర్వ వైభవాన్ని సంతరించుకొని జలకళతో రైతన్న కళ్లల్లో ఆనందాన్ని నింపిన సంగారెడ్డి చెరువు నిండిదనం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోనుందా? రైతుల ఆశలు ఆవిరి కానున్నాయా? రైతుల ఆశలు నెరవేరేదేప్పుడు? గత 9 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న రైతుల పోరాటానికి ముగింపేప్పుడు? సుదీర్ఘమైన ఆయకట్టు కలిగి ఎంతోమంది రైతులకు బాసటగా ఉన్న సంగారెడ్డి చెరువు సమస్యకు పరిష్కారం ఎన్నడు? కురిసిన వానలకు నిండుదనం సంతరించుకున్న సంగారెడ్డి చెరువు సరైన వసతులు లేక నిలిచిన నీరు రెండు, మూడు రోజులు కంటే ఎక్కువ రోజులు నిల్వ ఉండే పరిస్థితి లేదు. చెరువు అభివృద్ధికి అధికారికంగా మంజూరైన చెరువు పూడికతీత, అలుగు నిర్మాణ పనులు, తూము మరమ్మత్తులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొంతమంది ఉద్దేశం పూర్వకంగా చేసిన పిటిషన్ తో నిలిచిపోయాయని గ్రామస్తులు తెలియజేశారు. ఉద్దేశం ఏమైనాప్పటికీ రైతుల జీవితాలు మాత్రం ఆగమ్య గోచరంగ మారే పరిస్థితి కనపడుతుంది. సకాలంలో వర్షాలు కురిసిన, కురవకపోయినా నిండుకుండలా కనిపించే సంగారెడ్డి చెరువు నిండి ఉంటే రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకొనే అవకాశాలు ఉంటాయి. కానీ ఎటువంటి మరమ్మత్తులుకు నోచుకోక సంవత్సరాల తరబడి సమస్యల వలయంలో సంగారెడ్డి చెరువు ఉండడం రైతులను



ఆందోళనకు గురిచేస్తుంది. అధికారులు స్పందించి పనిచేయాలంటే చెరువు పై స్టే ఉండడంతో ముందడుగు వేయలేని పరిస్థితి. వాస్తవ పరిస్థితులు అధికారులకు తెలిసిన అంటి అంటున్నట్టు వ్యవహరించడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రస్తుతం ఉన్న నిండుదనం గండులు లేకుండా ఉంటే ఖచ్చితంగా రైతులకు న్యాయం జరుగుతుంది. కానీ గండులు పడి నీళ్లు నిల్వ ఉండకపోవడం ప్రత్యామ్నాయంగా నీటి కోసం రైతన్నలు ఆకాశం వైపు ఎదురుచూడాల్సిందే. ఈ మూన్నాళ్ల ముచ్చట ముచ్చటిగా కాకుండా సంపూర్ణ స్థాయిలో రైతులకు న్యాయం చేకూర్చే విధంగా నిండుదనాన్ని చిరస్థాయిగా నిలబడే విధంగా ఉండాలని లక్ష్మీపురం, పుల్లయ్య బంజర, కల్లూరు గ్రామస్తులు రైతన్నలు కోరుకుంటున్నారు.

# శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

## అన్నదానాలలో భారీగా పాల్గొన్న భక్తులు

**అశ్వారావుపేట, జూలై 27 (మనం న్యూస్):** మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో గురువారం పురష్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయి మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు, పంబిహరి, ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, పృధ్వీ, రమాదేవి,స్వప్న,గౌరీ, తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్య స్కూలు సందర్శించిన జడ్పిటిసి పైడి

**దమ్మపేట, జూలై 27(మనం న్యూస్):**మండలంలోని గండుగులపల్లి ఏకలవ్య స్కూల్‌ను దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు సందర్శించారు. అటెండెన్స్ తనిఖీ చేసి భోజన వసతులను పరిశీలించి వర్షాకాలం కారణంగా ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా స్కూలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపల్ కి సూచించారు. స్కూల్లో నందు ఉన్న డార్మెంటరీని పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులతో కలిసి కొంతసేపు గడిపారు. అలాగే ఏకలవ్య స్కూల్ నుంచి 150 మంది విద్యార్థులు సిబిఎస్ సిలబస్ టెస్ట్ నిర్వహించగా 80 మార్కులకు గాను ఏకలవ్య స్కూల్ విద్యార్థులకు 79, 78 మార్కులు వచ్చిన సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయులు స్థానిక నాయకులు పాల్గొన్నారు



# పారిశుధ్యం, పరిశుభ్రతతో వ్యాధుల దూరం

## గర్భిణీలు ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలి

## వినాయక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్

**అశ్వారావుపేట, జూలై 27(మనం న్యూస్):** పారిశుధ్యంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామ్ దాస్ అన్నారు. గురువారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మారుమూల అటవీగ్రామమైన దురదపడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి మలేరియా తదితర రక్తపరీక్షలు నిర్వహించి 6గురు జ్వర పీడితులను గుర్తించి చికిత్స చేశారు. 32 మందికి సాధారణ వ్యాధులకు అవసరమైన వైద్యం, మందులు అందించారు. ఈ సందర్భంగా డా.రాందాస్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రతినిత్యం గ్రామాల్లో అందుబాటులో ఉంటున్నారని ఆరోగ్యం విషయంలో ఏ సమస్య వచ్చినా వారికి సమాచారం అందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలన్నారు. గర్భిణీలను పరీక్షించి ప్రసవం కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు



వాడాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంజాలక్ష్మి, సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరావు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జగదీష్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం చెల్లమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదైవం ప్రాజెక్టును పరిశీలించిన ఎంపీడిఓ, తహశీల్దార్

**అన్నపురెడ్డిపల్లి, జూలై 27( మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు అన్నదైవం ప్రాజెక్టు కట్టను గురువారం ఎంపీడీవో అన్నపూర్ణ, తహశీల్దార్ భద్రకాళి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత వారం నుంచి కురుస్తున్న వర్షాలకు అన్నదైవం ప్రాజెక్టు కట్ట దెబ్బతిన్న స్థలాన్ని పరిశీలించి, ముందస్తుగా చర్యలు తీసుకుంటామని, అన్నదైవం ప్రాజెక్టు కట్టను ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. వారి వెంట ఎంపీఓ, రెవిన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.





# మరువలేని మహనీయుడు అబ్దుల్ కలాం

**ఏన్కూరు, జూలై 27(మనం న్యూస్):** భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయులను భారత దేశం ఎప్పటికీ మరువజాలదని మండల బీజేపీ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రక్షణ రంగంలో ఎన్నో శక్తివంతమైన రాకెట్లను తయారు చేసి, రక్షణ రంగంలో భారత్ ను ప్రపంచ పటంలో నిలిపారని కొనియాడారు. పాకిస్థాన్, చైనా లాంటి దేశాలు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసిన ఘనత కలాం అని తెలిపారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుళ్ల వెంకటేశ్వర్లు, దళిత మోర్చా అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, నాయకులు దేవిశెట్టి కృష్ణారావు, సత్యనారాయణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెగిపోయిన సంగం కుంట కట్ట, ఆర్అండ్‌బి రోడ్డు

**కారేపల్లి రూరల్, జూలై 27, (మనం న్యూస్) :** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన సంగం కుంట కట్ట వరద ఉధృతికి బుధవారం రాత్రి పూర్తిగా తెగిపోయినది. కాగా గ్రామం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి వద్ద వరద ఉధృతికి రోడ్డు కోతకు గురై ప్రమాదానికి లోనైంది. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు పేర్కొన్నారు. సంగం కుంట కట్ట తెగిపోవడంతో ఆయకట్ట రైతులు ఆందోళనకు గురయ్యారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : యస్ఐ

**వైరా, జూలై 27(మనం న్యూస్) :** రానున్న 48 గంటల్లో వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున వైరా మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. గ్రామాల్లోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నందునా జాగ్రత్తలు పాటించాలి. ఈ సీజన్ లో వర్షానికి పాములు, తేళ్లు, విష సర్పాలు రోడ్లపైకి వస్తాయి, ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప రోడ్లపైకి రావద్దు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు, వర్షపు నీటి వల్ల షాక్ కొట్టే ప్రమాదం ఉన్నందున అటువంటి వాటిని తాకకూడదు. ప్రధాన రహదారులపై వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలి. ముఖ్యంగా మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో వైరా వాగు పొంగిపొర్లుతున్నందున వాగు దాటే సాహసం చేసి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దు.అటుగా వెళ్ళే రోడ్డు తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. మండల ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్ళరాదని విజ్ఞప్తి. వర్షాలు పడేటప్పుడు చెట్ల కింద సెల్ ఫోన్ వినియోగించడం అత్యంత ప్రమాదకరం. సహాయం కోసం డయల్ 100 కానీ, స్థానిక పోలీస్ స్టేషన్ గాని సంప్రదించండి. సహాయ చర్యల కోసం పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధం. ప్రతిఒక్కరూ ఈ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు.



# ఏజీఎం హామీతో సమ్మె విరమించిన సోలార్ కార్మికులు

**ఇల్లందు, జూలై 27(మనం న్యూస్) :** ఇల్లందు, ఉసిరికాయలపల్లి లో రెండవ రోజు సమ్మె చేస్తున్న సింగరేణి సోలార్ కార్మికులు,విధులు బహిష్కరించి సోలార్ ప్లాంట్ ముందు ధర్నా నిర్వహించారు. అదే క్రమంలో సింగరేణి కాలరీస్ ఏజీఎం ప్రభాకర్ , శేఖర్, వీరు నాయక్ ల బృందం సమ్మె లో ఉన్న కార్మిక సంఘాల నేతలు అబ్దుల్ నబి సీఐటీయూ,యాకూబ్ షా వలి ఐఎఫ్టీయు,స్థానిక సర్పంచ్ బన్సిలాల్ లతో చర్చలు జరిపారు. వేతన పెంపుదల, ఇతర స్థానిక సమస్యలు, మౌళిక వసతుల కల్పన గురించి బీహెచ్ఈఎల్, సోలారిస్ కంపెనీ కాంట్రాక్టర్ లతో విడివిడిగా మాట్లాడి స్థానిక సమస్యలు తక్షణం పరిష్కరించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వేతన పెంపుదల ఆగస్టు 20 వరకు అయ్యేలాగ చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. అనంతరం సోలార్ ప్లాంట్ కార్మికులు సమ్మె విరమించారు.అనంతరం జరిగిన సభలో సిఐటియు ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ఎస్ ఏ నబి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఇఫ్టు) రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, ఉసిరికాయలపల్లి సర్పంచ్



బన్సి లు పాల్గొని మాట్లాడుతూ సోలార్ కార్మికుల ఎలక్ట్రీషియన్ స్కిల్ , జీతం 695,సెక్యూరిటీ గార్డుకు సెమీ స్కిల్ జీతం రోజుకు577గ్రాస్ కటింగ్ మాడిల్ క్లీనింగ్ చేసే కార్మికుడికి ఆన్ స్కిల్ ,జీతం 494రూ ఇవ్వాలని సింగరేణి అధికారులకు చెప్పామని,20 మంది కార్మికులు ఉంటే బోనస్ అమలుచేయాలి. అని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు సంజీవ్, రాజు, బాలు, ప్రేమ్ సింగ్, ఉపేందర్,శంకర్‌బాలు,హరి,గణేష్, రామకృష్ణ, శ్రీను అంజి తదితరులు పాల్గొన్నారు.

# అలుగుపడి ఉప్పొంగుతున్న ఇల్లందు చెరువు

## అర్ధరాత్రి నుండి సహాయక చర్యలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**ఇల్లందు, జూలై 27 (మనం ప్రతినిధి) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లందు పాడుచెరువు ఉప్పొంగుతోంది. వరదల వల్ల లోతట్టు ప్రాంతాలు నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది కలకుండా అర్ధరాత్రి నుండే సహాయక చర్యలలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దోమలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ షేక్ అంకు షావలి పాల్గొన్నారు. అర్ధరాత్రి సమయంలో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా పరిశీలించి ఎక్కడ ఏ సమస్య వచ్చిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి సమస్యని పరిష్కరూపం దాల్చారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఇంతటి భారీ వర్షాలలో కూడా ఇల్లందు పట్టణంలోని ఏ ఒక్క కుటుంబం వరదలవల్ల ఇబ్బంది కలగలేదంటే ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు పాలకవర్గం పట్టుదలతో బుగ్గ వాగు ప్రక్షాళన చేయడం వల్లే సాధ్యపడిందని అన్నారు. ఇల్లందు పట్టణంలోని 1,2, 3,4 5, 6, 18, 19, 20 వార్డులు బుగ్గవాగుని అనుకుని ఉంటాయని, చెరువు నిండడం వల్ల వరద ఉధృతి తీవ్రస్థాయిలో వస్తున్నా ముందస్తు చర్యలు తీసుకున్నారు గనుకనే ఏ ఒక్క కుటుంబం కూడా ఇబ్బంది కలగలేదన్నారు. అక్కడక్కడ కరెంటు పోల్స్ విరిగాయి వెంటనే విద్యుత్ అధికారులను పిలిపించి వాటి మరమ్మతులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఒక కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డి ఈ నవీన్ ,





విద్యుత్ డిపార్ట్మెంట్ డిఈ , ఏఈ కుమారస్వామి, ఏఈ శంకర్ , విద్యుత్ ఏఈ , మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి , వార రవి , ఎలమందల వీణ, మొగలి లక్ష్మి , సానిటరీ ఇన్స్పెక్టర్ జవాన్లు ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.....

# ఆనందం కోసం వెళ్లి విషాదాన్ని కొని తెచ్చుకోవద్దు

## – ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మనంప్రతినిధి) :** భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని, జిల్లాలో ప్రస్తుత పరిస్థితిని పరిశీలించడానికి వచ్చిన మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ముందుగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తో కలిసి కిన్నెరసాని డ్యాం వద్దకు వెళ్లి అక్కడ వరద ఉధృతిని పరిశీలించారు. డ్యాంకు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్యాంలు, వాగులు, నదుల వద్దకు సరదాగా వరద ఉధృతిని చూసేందుకు వచ్చి ప్రమాదాల బారిన పడొద్దని జిల్లా ప్రజలకు, పర్యాటకులకు విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు నదులు పొంగి పొర్లుతున్నాయని, కొన్ని చోట్ల రహదారులపై వరద నీరు చేరి దాటడానికి వీలు లేకుండా ప్రమాదకరంగా మారాయని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలియజేసారు. అనంతరం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. అధికారులు, సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, సిఐ వినయ్ కుమార్, ఎస్సైలు నరేష్, రాము, రాఘవయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# బసప్ప క్యాంపు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

**బూర్గంపహాడ్, జూలై 27 (మనం న్యూస్):** మండలంలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ దుర్గమ్మ గుడి ఎదురు నుంచి బసప్ప క్యాంపు వెళ్లే దారిలో రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలు వలన బురదమం అయి ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు పంచాయతీ కార్యదర్శి మహేష్ దృష్టికి బిఆర్ఎస్ నాయకులు తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి ఐటిసి పి.ఎస్.పి.డి ఫ్యాక్టరీ నుండి వచ్చే పీజీ చిప్స్ ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు.



# మండలంలో కలెక్టర్ పర్యటన

**బూర్గంపహాడ్, జులై 27 (మనం న్యూస్):** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగి పొర్లుతూ ఉగ్రరూపం దాల్చింది బూర్గంపహాడ్ మండల పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు వచ్చేసింది గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకుని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా లోతట్టు ప్రాంతాలను విస్తృతంగా పర్యటించారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం అదే విధంగా ఆంధ్ర,తెలంగాణ సరిహద్దు ప్రాంతం లోని కిన్నెర సాని బ్రిడ్జి వద్ద వరదలను పరిశీలించారు.ˇంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు చేశారు. వారి వెంట జిల్లా అధికార యంత్రాంగం ఉన్నారు.



# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పోలేపాక కుమార స్వామి

**ఇల్లందు, జూలై 27 (మనం న్యూస్):** ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్ అంకు షావలి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో ఇల్లందు మున్సిపాలిటీ నందు ఏఈ గా విధులు నిర్వహిస్తున్న కుమారస్వామి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, అంకు షావలి. డి ఈ, నవీన్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఆజం, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు...



# ఎమ్మెల్సీ తాతా మధుపై విమర్శలు ఊరుకోబోం

## బిఆర్ఎస్ నాయకులు యలమద్ది రవి

**ఇల్లందు, జూలై 27 (మనం న్యూస్):** ఎంఎల్సి తాతా మధుపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని బిఆర్ఎస్ నాయకులు యలమద్ది రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ అండదండలతో ఎదిగి అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టిన పొంగులేటి పంచన చేరి అవాకులు చివాకులు పేలితే తగిన రీతిలో బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకులు మానవతారాయ్‌ను హెచ్చరించారు. నిరంతరం తను నమ్మిన పార్టీ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తాత మధు మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గులేని పని అని అన్నారు. పదవి కాంక్ష కోసం దళితుల్ని అవమానపరిచే విధంగా మాట్లాడినటువంటి వాళ్ళ పంచన చేరిన నీకు అసలు సీటు వస్తుందో లేదో నీకే తెలియదు, వచ్చిన నిన్న ఇక్కడ దళితులు అంటే ఏమిటో నీకు రుచి చూపించే రోజు దగ్గర్లోనే ఉంది అని అన్నారు. ఎమ్మెల్యే పదవి కోసం దళితుల ఆత్మగౌరవాన్ని పొంగులేటి శ్రీనివాస్ దగ్గర తాకట్టు పెట్టావని ఎద్దేవా చేశారు... కక్కిన కూడు కోసం కుక్కల ఆశపడతాయని అలా ఎవడో కక్కిన కూడు తింటూ తాతా మధు మీద నోరు జారితే ఉరికించి కొడతామని హెచ్చరించారు.



# పంచాయతీ కార్మికుల సమ్మెకు తాత్కాలిక బ్రేక్

**బూర్గంపహాడ్, జూలై 27 (మనం న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో సారపాక గ్రామపంచాయతీ ప్రజల ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు సమ్మెను స్వచ్ఛందంగా, తాత్కాలికంగా నిలిపివేసి విధులలో హాజరయ్యామని పంచాయతీ కార్మికులు తెలిపారు. ప్రజల బాగోగులు చూసే బాధ్యత మా పై ఉన్నందున ఈ స్వచ్ఛంద నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.





## అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి : పీవో


**అశ్వాపురం, జూలై 27 (మనం న్యూస్):** మండల పరిధిలోని గోదావరి వరదల పై అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిపిఓ ప్రతీక్ జైన్ ఆదేశించారు. గురువారం ఆయన తుమ్మలచెరువు లోతువాగును సందర్శించారు. పొంగిపొర్లుతున్న వాగులు వంకలు ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వరదలు కారణంగా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముందుగానే ప్రమాదాలను అంచనా వేసి లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని అన్నారు. తుమ్మలచెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి, ఎంపీటీసీ తాటి పూజితలను తుమ్మల చెరువు పరిధిలోని వరద సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన వెంటనే అధికారులకు తెలియజేసి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.

## గోదావరి ముంపు గ్రామాల్లో సిపిఎం నాయకుల పర్యటన



**చర్ల, జూలై 27 (మనం న్యూస్) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయం చేసుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ముంపు గ్రామాల ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాక శ్రీనివాస్ చర్ల మండల కార్యదర్శి కారం నరేష్ అధికారులను కోరారు. గురువారం మేడివాయి కాలనీ,జంగాలపల్లి గ్రామాల్లో పర్యటించారు, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించాలని , శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని వారికోసం పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే స్థానిక అధికారులకు తెలియజేయాలని , ముంపు గ్రామాల ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి గ్రామాలు ఖాళీ చేయించాలని కోరారు. దీర్ఘకాలిక దృష్టితో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు, కృష్ణ కొమరం కాంతారావు, బందెల చంటి, బాలాజీ ,సమ్మక్క పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలకు గ్రామస్తుల తరలింపు



**చర్ల, జూలై 27 (మనం న్యూస్) :** చర్ల మండలంలో గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో ముంపు ప్రాంత మైన మేడువాయి కాలనీ గ్రామంలోని ప్రజలను ముందస్తు జాగ్రత్తగా గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు వారితో పాటు చర్ల తసిల్దార్ భరణి బాబు, ఎస్ఐలు వెంకటపయ్య, సూరి దగ్గరుండీ మరీ పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు రాజబాబు, రైతుక్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కాకి అనిల్, సోసిల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు పాల్గొన్నారు

# వర్షాకాలంలో చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ రాజశేఖర్ ( చిన్నపిల్లల వైద్య నిపుణులు)




**భద్రాచలం, జూలై 27(మనం న్యూస్) :** వర్షాకాలం అందులోనూ వరదల సమయం, వర్షాకాలంలో పెద్దలతోపాటు చిన్న పిల్లలకు సైతం అనారోగ్య సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. గ్రామాల్లో ఉండే చిన్నపిల్లల తల్లిదండ్రులు సమయానికి వైద్య సేవలు అందక ఆందోళనకు గురవుతుంటారు. వరదల వలన రాత్రి సమయంలో రహదారి దిగ్బంధం, కొన్ని గ్రామాల్లో వాహనాల సదుపాయాలు లేక ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. అందుకే చిన్నపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భద్రాచలం పట్టణ చిన్నపిల్లల వైద్యుని నిపుణులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ పలు సూచనలు చేశారు. ఆయనతో మనం ప్రత్యేక ఇంటర్వ్యూ....

**వర్షాకాలం కాబట్టి చిన్నపిల్లలు పట్ల ఏ విధంగా జాగ్రత్త వహించాలి?**

**డాక్టర్ :** వర్షాకాలంలో మంచినీరు విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. కాచి చల్లార్చి వాడాలి. ఈ వర్షాల వల్ల ఈగలు బాగా పెరిగాయి. ఈగలవాలిన ఆహారం తింటే విరోచనాలు, వాంతులు ,అంటూ వ్యాధులు ప్రజలే అవకాశం ఉంది. కాబట్టి ఇంట్లోకి ఈగల రాకుండా తినే ఆహారంపై ఈగల వాడకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి. పిల్లలకి తినిపించే ఆహారం తినే సమయంలో వేడిగా ఉంటే రోగాలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

**జలుబు, జ్వరం తగిలితే ఇంటి వద్ద ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి**

**డాక్టర్:** వర్షాకాలంలో పిల్లలకి జలుబు, కొంచెం జ్వరం రావడం జరుగుతుంది. మన దగ్గర ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం, మలేరియా దోమ కాటు వల్ల వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఇంట్లో దోమలు లేకుండా ఇంటి చుట్టుపక్కల ఎటువంటి నీటి నిలవలు లేకుండా, దోమతెర, వాహనం లిక్విడ్ మస్కిటో రెపాలెంట్ వాడడం అవసరం. సాధారణ జలుబు జ్వరానికి పారాసెటమాల్ సిరప్ వేసుకోవచ్చు. జలుబు కోసం సెట్రిజిన్ సిరప్ వాడుకోవచ్చు. జ్వరం 101 కంటే ఎక్కువగా ఉన్నా, దగ్గు ఆయాసం ఎక్కువగా ఉన్న బాగా నీరసంగా ఉన్న వెంటనే డాక్టర్ను సంప్రదించాల్సిన అవసరం ఉంది.

**చిన్నపిల్లలకు తలస్నానం ఎన్ని రోజులకు ఒకసారి చేపించాలి..?**

**డాక్టర్** :చిన్నపిల్లలకు తలస్నానం నాలుగు ఐదు రోజులకు ఒకసారి మాత్రమే చేయించాలి. మరి ఎక్కువసేపు కాకుండా త్వరగా తల స్నానం చేయడం పూర్తి చేయాలి. తల ఎక్కువగా తడి లేకుండా వెంటనే డ్రై చేయాలి. తల స్నానం తర్వాత సాంబ్రాణి పొగ వేయడం మంచిది కాదు.

**గ్రామాల్లో నివసించే వారికి వైద్య సేవలు అందుబాటులో లేకపోతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**డాక్టర్** :గ్రామంలోనైనా, పట్టణంలోనైనా ఎవరైనా ఆరోగ్య విషయంలో సరైన శ్రద్ధ తీసుకోవాలి. అంటే ఆహారం, నీరు పరిశుభ్రంగా ఉంటే చాలా వరకు వ్యాధుల నివారణ జరుగుతుంది. అలాగే దోమలు, ఈగలు పరిసరాల్లో ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పోషకాహారం సరిపడా పిల్లలకు ఇవ్వగలిగితే చాలావరకు ఆరోగ్య పరిస్థితి బాగుంటుంది.

**చిన్నపిల్లలకు జ్వరం, జలుబు రాకుండా ఉండాలంటే తల్లులు పాటించాల్సిన ఆహార నియమాలు**

**డాక్టర్** :జలుబు రాకుండా చేయలేము. దాని తీవ్రత ఎక్కువ లేకుండా ఉండాలంటే మనం తీసుకున్నటువంటి నీరు పరిశుభ్రంగా ఉండాలి. ఇంట్లో ఎటువంటి పొగ లేకుండా చూసుకోవాలి. సాంబ్రాణి, అగరవత్తులు, చుట్టా ,సిగరెట్టు, జెట్ కాయిల్స్ లాంటి పొగ వచ్చే వస్తువులు ఇంట్లో వాడవద్దు. చిన్నపిల్లల తల్లులు పోషకాహారం సరిపడా తీసుకోవాలి.

# పంచాయతీ కార్మికుల సమ్మె తాత్కాలికంగా విరమణ



**చర, జూలై 27 (మనం న్యూస్ ) :** గోదావరి వరద సహాయక చర్యల్లో పాల్గొనడం కోసం ప్రజా సంక్షేమాన్ని ప్రజల ఆరోగ్యాన్ని గమనంలో ఉంచుకొని గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో గత 23 రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమణ చేశారు. గోదావరి వరద సహాయక చర్యల్లో పంచాయతీ కార్మికులందరూ భాగస్వాములు కావాలని సమ్మెకు నాయకత్వం వహిస్తున్న జేఏసీ , సిఐటియు నిర్ణయించింది. ఈ మేరకు సిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి జేఏసీ కన్వీనర్ కళ్యాణ్ సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీ ఓ కలిసి ఒక వినతి పత్రాన్ని అందించారు. గోదావరి వరదల ఉధృతి తగ్గిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడగానే తిరిగి తమ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో తాము కూడా భాగస్వాములు అవుతామని వినతి పత్రంలో పేర్కొన్నారు. 23 రోజుల సమ్మెకు చర్ల మండలంలోని ప్రజలు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు తమకు సంపూర్ణ మద్దతునిచ్చాయని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి వరదల వల్ల చర్ల మండలంలో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాలని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇటువంటి నేపథ్యంలో ప్రజలకు సేవలు అందిస్తామని ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షులు విజయకుమార్. నరసింహారావు . రాజేష్ రమేష్ తిరుపతి ప్రసాద్ ముకుందం నాగరాజు ప్రేమ్ బాలకృష్ణ మధు లక్ష్మణ్ వెంకటేశ్వర్లు రవీందర్ గోపయ్య రాజు మూర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హృదయ విదారకం...

### ఆదుకున్న అపన్న హస్తాలు..

### పొత్తిళ్లలో బిడ్డను పెట్టుకొని సాయం కోసం చూస్తున్న తల్లి



**అశ్వాపురం, జూలై 27 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో బుధవారం రాత్రి గోదావరి వరదలు ఆ కుటుంబాన్ని ముంచెత్తడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం నిలిచింది. సమాచారం అందుకున్న యువసేన నాయకులు హుటాహుటిన ఆ కుటుంబాన్ని రక్షించి పునరవాస కేంద్రానికి తరలించారు. అర్ధరాత్రి సమయంలో పిడమర్తి శ్రీను ఇంటిని వరద ముంచెత్తడంతో ఆ కుటుంబంలోని ఇల్లాలు చంటి బిడ్డను పొత్తిళ్లలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ చేతులు కట్టుకొని తలా ఓ మూలన సహాయం కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. సమీప కుటుంబం వారి పరిస్థితిని గమనించి యువసేన వారికి సమాచారం అందజేశారు. వర్షాలు మొదలైన నాటినుంచి యువ సేన వారు వరదల్లో చిక్కుకున్న తుఫాను బారిన పడి ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకుంటా మని వారు గ్రూపుల్లో మెసేజ్ పెట్టారు. ఈ విషయం తెలిసిన సమీప కుటుంబం యువసేన కు సమాచారం అందజేశారు. దీంతో ఆ కుటుంబం వరద ముంపు నుంచి ఆదుకోబడింది. ఆ కుటుంబ పరిస్థితిని చూసి అయ్యో అంటున్నారు. అలాగే యువసేన నాయకులను అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# జలమయమైన పలు రహదారులు

## – సమన్వయంతో పని చేస్తున్న మండలాధికారులు

**పినపాక, జూలై 27(మనం న్యూస్ ) :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పినపాక మండలంలో పలు రహదారులు జలమయమయ్యాయి. ఈ బయ్యారం గ్రామంలో గల పెద్ద వాగు గత వంద సంవత్సరాలుగా చూడని విధంగా ప్రవహించి రోడ్లపైకి వరద చేరింది. ఈ బయ్యారం ప్రధాన రహదారిపై పలుచోట్ల రోడ్లపైకి ఎక్కి ప్రవహించింది. అలాగే జానంపేటలో, పినపాక తోపాటు పలు గ్రామపంచాయతీలలో రహదారులపై నీరు చేరడంతో స్థానిక సెక్రటరీలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రహదారులను పూర్తిగా మూసివేశారు. వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బయ్యారం పెద్దవాగులో చిక్కుకున్న వృద్ధురాలు సూరమ్మను స్థానిక ఎస్సై నాగుల్ మీరా ఖాన్, తహసీల్దార్ ప్రసాద్ నవ తెలంగాణ ద్వారా విషయం తెలుసుకొని రక్షించి పునరావాస కేంద్రానికి పంపించారు. పెద్ద బాబు ముంపుతో సుమారు ఎల్చిరెడ్డిపల్లి లో 30 కుటుంబాలు, బయ్యారంలో 20 కుటుంబాలను పునరా రావాస కేంద్రానికి తరలించారు. అలాగే జానంపేటలో ,చేగర్షల ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి వివిధ గ్రామపంచాయతీల నుండి ముంపు బాధితులను తరలిస్తూనే ఉన్నారు. తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, సీఐ రాజగోపాల్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్, వివిధ శాఖల అధికారులు, సమన్వయంతో



పని చేస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో భోజన సదుపాయం సైతం కల్పించినట్లు తెలిపారు. పోతిరెడ్డిపల్లి వద్ద రైతు సమన్వయ సంఘ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి పక్కనే ఉండి అన్ని సమీక్షిస్తూ వరద బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. టీ కొత్తగూడెం గ్రామంలో వాసు బాబు , బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష, విపక్ష నాయకులు వరద సహాయక చర్యల్లో తమ వంతుగా సహాయం అందిస్తున్నారు.

# లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం

**మణుగూరు, జూలై 27 (మనం న్యూస్) :** గత రెండు రోజులుగా, ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, మణుగూరు మున్సిపాలిటీ ,శేషగిరి నగర్ గ్రామం నందు



నీట మునిగి, ఇండ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని బాధితులకు రోడ్డు కనెక్షన్ తెగిపోవడం వలన మణుగూరు సురక్ష బస్టాండ్ లో నిలిచిపోయిన వరంగల్ డిపో బస్సు డ్రైవర్ లకు లయన్స్ క్లబ్ మణుగూరు , నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ సంయుక్తంగా 27 జూలై 2023 నా మణుగూరులో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచంద్రరావు, సెక్రటరీ షేక్ మీరా హుస్సేన్ ఫాస్ట్ ప్రెసిడెంట్ తార ప్రసాద్ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లను వీధులను పరిశీలించి ఇంకా భారీ వర్షాల కారణం వలన తీసుకోవలసిన జాగ్రత్తలపై వరద బాధితులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు , ఈ సందర్భంగా వరద బాధితులు లయన్స్ క్లబ్ మన ఊరికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపదలలో అన్నలాగా లయన్స్ క్లబ్ సేవలు మర్చిపోలేవని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్ రావు, మాజీ అధ్యక్షులు ముత్తంశెట్టి. నాగేశ్వర రావు, సెక్రటరీ షేక్ మీరా హుస్సేన్, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా ప్రసాద్, భూక్యా. తార, భరత్, మమత, వసంత, మెంతయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటన ఉన్నప్పుడే హడావిడి

## -- ఇరిగేషన్ అధికారులపై ఎమ్మెల్యే వీరయ్య ఆగ్రహం

**భద్రాచలం, జూలై 27( మనం న్యూస్):** భద్రాచలం పట్టణం గోదావరి వరద ప్రభావిత ప్రాంతం కొత్త కాలనీలో ఎంఎల్ఏ పొదెం వీరయ్య విస్తృతంగా పర్యటించారు.



వరదతో ఇల్లన్ని పట్టి మునిగి ఉంటే అన్ని మోటర్లు పనిచేస్తున్నాయని చెప్తున్నటువంటి అధికారులు, కేవలం ఒక్క 10 హెచ్ పి మోటర్ తో నీటిని తోడటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాలయం ప్రాంతంలోని నిన్నటి నుంచి వరద నీరు, వాళ్ళ షాపులోకి చేరి విస్తా కాంప్లెక్స్ టెంపుల్ ఏరియాలోని వ్యాపారస్తులు పూర్తిస్థాయిలో నష్టపోయారు. నిన్నటి నుంచి పనిచేయని మోటార్లు జిల్లా మంత్రి వస్తున్నాడనే సరికి పాత మోటర్లకు రిపేర్లు, కొత్త మోటర్లు తీసుకువచ్చి నీళ్లను తోడుతున్నారు. మంత్రి పర్యటన పూర్తవగానే యధావిధిగా మోటర్లు ఆపేస్తారు, కొత్త మోటర్లు మాయం అవుతాయి అని వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం షో రాజకీయాలు చేసేందుకే పర్యటనలు చేస్తున్నారు. గాని,ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపెట్టేందుకు చర్యలు లేవు. మంత్రి పర్యటన కేవలం పబ్లిసిటీ కోసమే తప్ప ప్రజల యోగక్షేమ అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే వీరయ్య విమర్శించారు.

# అధైర్య పడకండి అండగా ఉంటా...

## ముంపు ప్రాంతాలను దెబ్బతిన్న రోడ్లను పరిశీలన..

## ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురండి... : ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**కరకగూడెం, జూలై 27 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించారు. మండలంలో గత మూడు నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులను , వాగులను అలుగులను వద్దకు వెళ్లి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అదేవిధంగా దెబ్బ తిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .భారీ వర్షాలతో అన్ని గ్రామాలలో చెరువుల అలుగులు పోస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాలలో ప్రజా ప్రతినిధులు





నాయకులు , నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలలో పాలు పంచుకోవాలని ఆదేశించారు. ఈ సమయంలోనే ప్రజలకు అండగా నిలవాలని అన్నారు .వరదలతో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏ సమస్య ఉన్నప్పటికీ తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతంలో సిఐ వినయ్ కుమార్ పటిష్ట భద్రత

**బూర్గంపహాడ్, జూలై 27 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ముంపు ప్రాంత రహదారుల వద్ద సిఐ వినయ్ కుమార్ పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు. కొల్లు చెరువు వద్ద కిన్నెరసాని వరద రోడ్డు పైకి ఎక్కి చేరడంతో అక్కడ వాహన దారులు ఆ రోడ్డు పై ప్రయాణం చేయకుండా స్వయంగా సిఐ వినయ్ కుమార్ మొద్దును మోసుకొచ్చి రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో అది ప్రజలు వాహన దారులు ఆశ్చర్యపోయారు. ఇవ్వాళ రేపు కానిస్టేబుళ్లు కూడా హెల్పర్ తో పని చేయించే రోజులు ఇవి. కానీ స్వయంగా సిఐ నే మొద్దును మోయడం వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ర్రోడ్డు దాటి వెళ్ళకుండా ప్రజలు సహకరించాలి అని సిఐ కోరారు.

# గోదావరి ఉధృతిని పరిశీలించిన జడ్పిటిసి

**బూర్గంపహాడ్, జూలై 27 (మనం న్యూస్):** నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా గోదావరిలో అధిక నీటి శాతం నమోదయింది, బూర్గంపాడులో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి, హుటా హుటిన ప్రజల వద్దకు చేరుకున్న బూర్గంపహాడ్ మండల



జడ్పిటిసి కామారెడ్డి శ్రీలత పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నీట మునిగిన ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి మట్టం తగ్గేవరకు ప్రజలు అధికారులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ స్వప్న ప్రధానకార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం , టౌన్ అధ్యక్షులు సోహేల్ పాషా, మండల మైనారిటీ అధ్యక్షులు సాధిక్ పాషా, వార్డ్ మెంబర్ సౌకత్ అలీ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పునరావాస కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి

**భద్రాచలం, జూలై 27( మనం న్యూస్ ):** వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలి అని సిపిఎం డిమాండ్ చేసింది. భద్రాచలం పట్టణంలో వరద ముంపుకు గురైన కుటుంబాలకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముంపుకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునావాస కేంద్రం నన్నపనేని స్కూల్ ను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఉన్న ముంపు బాధితులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం ముందస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టకపోవడం వలన అశోక్ నగర్ కొత్త కాలనీ, విస్తా కాంప్లెక్స్, ఏఎంసీ కాలనీ తదితర కాలనీలు ముంపుకు గురవుతున్నాయని అన్నారు. కేంద్రాలలో త్రాగునీరు ,మెడికల్ క్యాంపు దోమలు విస్తరించకుండా జెట్ కాయిల్స్ అన్ని అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. సమయానికి భోజనం, పిల్లలకు రొట్టె ,పాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ముంపుకు గురైన కుటుంబాల వారు వివిధ వృత్తులు చేసుకుంటూ జీవించే పేద కుటుంబాల వారిని పనికి వెళితేనే పూట గడిచే పరిస్థితి ఉన్నందున వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేమి తీరు..విద్యార్థుల భవిష్యత్తుపై బాధ్యతేది

## అరకోరా సౌకర్యాలు...అపరిశుభ్రత వాతావరణం.. ఎంపీటీసీలు వేముల భారతి, సత్యవరపు తిరుమల గురుకుల పాఠశాలను సందర్శించిన ప్రజా ప్రతినిధులు





**అశ్వారావుపేట, జూలై 27,(మనం న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు లక్షలు ఖర్చు చేస్తున్నాం అని చెబుతూ, విద్యార్థుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఎంపీటీసీలు వేముల భారతి, సత్యవరపు తిరుమల మండిపడ్డారు. గురువారం పట్టణంలోని బీసీ గురుకుల బాలికల పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి వారిని వివరాలు అడగగా తమ బాధలు చెప్పుకున్నారు. ఆహారం సరిగా ఉండటం లేదని, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో దోమల ఎక్కువగా ఉంటున్నాయని,అనారోగ్యం బారిన పడుతున్నామని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై స్పందించిన ప్రజాప్రతినిధులు వంటగది, పాఠశాల పరిశారాలను పరిశీలించగా విద్యార్థులు చెప్పిన విషయాలను నిజమేనని గ్రహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నీరు నిల్వ ఉండటం వల్ల అనేక అంటూ రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులు ప్రభుత్వం ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు అవస్థలు చూసేందుకు ఒకసారి ఈ పాఠశాలను సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహిళ నాయకులు మరియమ్మ, రమాదేవి ,నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి : డిఎస్పి రమణమూర్తి



**ఇల్లందు, జూలై 27 (మనం న్యూస్):** మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని డిఎస్పి రమణమూర్తి సూచించారు. అవసరం ఉంటేనే తగు జాగ్రత్తలతో బయటికి రావాలని తెలిపారు. పిల్లలు.. వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని, బయట కరెంట్ స్తంభాలు పట్టుకోరాదని, రోడ్ల మీద మ్యాన్ హోల్స్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రైతన్నలు పొలాల దగ్గర విష సర్పాలు, విద్యుత్ స్తంభాల దగ్గర జాగ్రత్తగా ఉండాలన్నారు.

# ప్రమాదం గుప్పిట్లో ఆళ్లపల్లి మండలం

## జల ప్రళయం విలయ తాండవం
## వరద ఉధృతికి ఒరిగిపోయిన బ్రిడ్జి పిల్లర్లు
## తెగిపోయిన రోడ్డు మార్గాలు
## – పలు గ్రామాలు జలదిగ్బంధం
## అపార నష్టాన్ని మిగిల్చిన వరదలు





**ఆళ్లపల్లి, జూలై 27 (మనం న్యూస్):** మండల వ్యాప్తంగా గత ఐదు రోజులుగా మేఘాలకు చిల్లు పడిందా అనే విధంగా కుండ పోత వర్షాలు కురుస్తూ మండలంలో జల ప్రళయం విలేయతాండవం చేస్తుంది. గత వందల సంవత్సరాల లో ఎన్నడూ లేని విధంగా కుండపోతగా కురిసే వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు, నిండుకుండల్లా మారి రోడ్ల పైనుండి జననివాసాల్లోకి భారీగా వరద నీరు చేరి జనజీవనం అతలాకుతలమైపోతున్నారు. . కిన్నెరసాని, జల్లేరు, కోడెల, వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కిన్నెరసాని వరద ప్రవాహం రాయపాడు, ముత్తాపురం గ్రామాలనీ చుట్టుముట్టడంతో పూర్తిగా ఇండ్లలోకి వరద నీరు చేరి రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామస్తులు డాబాలపై తలదాచుకున్నారు. కిన్నెరసాని వరద ఉధృత వల్ల రాయిగుడానికి చెందిన పలువురి 10 ఆవులు, దూడలు, ఎద్దులు, వరద ఉధృతికి కొట్టుకొని వెళ్లి చనిపోవడంతో సంబంధిత రైతులు ఈ అకాల వరదల వల్ల తమకు జీవనాధారమైన గోవులని కోల్పోవడం జరిగిందని వారు కన్నీరు మునిరవుతున్నారు. లక్ష్మీపురం– ఆళ్లపల్లి ప్రధాన రహదారి మధ్యలో వరద తాకిడికి బ్రిడ్జి కోతకు గురి కావడంతో స్థానిక ఎంపీపీ సంఘటన స్థలాన్ని పరిశీలించి త్వరగా మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. రాయపాడు ముత్తాపూరం సమీపంలో వరద ఉధృతతో కొత్తగూడెం నుండి మార్కోడు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి మధ్యలో భారీ నుంచి అతి భారీ గుంతలు ఏర్పడ్డాయి.మండల కేంద్రం నుండి మార్కోడు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సమీపంలో చంద్రపురం గ్రామానికి నూతనంగా నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన పిల్లర్లు వరద తాకిడికి వంగిపోవడం జరిగింది. మండల వ్యాప్తంగా రాయపాడు ముత్తాపురం రాయి గూడెం బోడయ్యకుండా చంద్ర పురం సీతానగరం అడివిరామవరం గ్రామాలు పూర్తిగా జగదిగ్బంధంలో చిక్కుకొని రాకపోకలు పూర్తిగా స్తంభించడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు, బ్రిడ్జిలు, చెరువుల అలుగులు వరదలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో స్థానిక ఎస్సై రతీష్, పోలీస్ సిబ్బందితో, ఎంపీడీవో ఎం రామారావు ఎంపీ ఓ కార్యదర్శులు వారి సిబ్బంది తో, తాసిల్దార్ సుల్తాన్, వారి సిబ్బందితో, స్థానిక ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, వర్షంలోనూ రాత్రి పగలు తేడా లేకుండా ముప్పు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ ఎవరిని వరద ప్రవాహం ఉన్న చోటికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు.

# అనారోగ్యం తో ఉన్న వారిని పరామర్శించిన జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత



**బూర్గంపహాడ్ జులై 27 (మనం న్యూస్) :** సోంపల్లి గ్రామం లో డెంగ్యు జ్వరాలు వ్యాపించటం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి ఆరోగ్యం శాఖ సిబ్బంది తో కలిసి జ్వరాలతో బాధపడుతున్న వారి నివాసనికి వెళ్లి పరామర్శించి దగ్గరుండి పరీక్షలు చేపించి,ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి ఇబ్బంది పడొద్దని ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం సేవలు అందుబాటులో ఉన్నాయని సూచించారు, 24 గంటలకు వైద్యం సిబ్బంది అందుబాటులో ఉంటారని జ్వరం ఎక్కువగా ఉంటే వెంటనే పి.హెచ్.సి.,గాని సిహె.చ్.సి గాని వెళ్ళమని సూచించారు, వాతావరణం కారణంగా అంటు వ్యాధుల వ్యాపించకుండా ప్రత్యేకం జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ సిబ్బందికి వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బూరం శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ తోకల అనిత, వార్డ్ మెంబర్ కనుక సీతయ్య, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ధనుగురి నాగేశ్వరరావు, పండగ రాములు, గ్రామ ఎస్.సి. సేల్ అధ్యక్షులు పెంక్య శ్రీను, డాక్టర్ సాహితి ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు

# నేమలి పేట లో వరద బాధితులకు అన్నదానం



**దమ్మపేట, జూలై 27(మనం న్యూస్):** మండలంలోని నెమలిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వరద బాధిత ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఎంపీడీఓ నాగేశ్వరరావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప గ్రామ ప్రజలు ఎవరు బయటకు రావద్దని అవసరమైతే జాగ్రత్తగా బయటికి రావాలని అలాగే కరెంటు పోల్స్ దగ్గరికి అలా వద్దని వరద ముంపు గురైన ఇండ్లలో జాగ్రత్తగా ఉండాలని ఆయన తగు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు శ్రీపాద రామానుజ చారి నెమలి పేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్సల్టెంట్ వైద్యులకు ఉత్తర్వులను అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మనంప్రతినిధి):** సింగరేణి సంస్థలో మెడికల్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్ వైద్యుల పోస్టుల కొరకు ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక ఉత్తర్వులను జిఎం(పర్సనల్ ) వెల్ఫేర్ అండ్ ఆర్సి కె బసవయ్య గురువారం అందచేసారు. సింగరేణి లోని ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులలో ఒక సంవత్సర కాలవ్యవధితో కాంట్రాక్టు పద్ధతిలో మెడికల్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్ వైద్యుల నియామకం కోసం ఇటీవల సింగరేణి ప్రధాన కార్యాలయంనందు డైరక్టర్ (పా) ఫైనాన్స్ ఎన్ బలరాం నిర్వహించిన వాక్ఇన్ ఇంటర్వ్యూలో అర్హత సాధించి ఎంపిక కాబడిన 13 మంది మెడికల్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్ వైద్యులకు గురువారం ఒరిజినల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య ఆధ్వర్యంలో నిర్వహించి తదుపరి ఉత్తర్వులను అందజేశారు. సంస్థ ఛైర్మన్ మరియు సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామని, వైద్యులు అందుబాటులో ఉండేలా చూసేందుకు వీలుగా వైద్యులకు నియామకం చేపట్టినట్లు జిఎం (పర్సనల్) బసవయ్య తెలిపారు. సింగరేణిలో పని చేసే అవకాశం లభించటం వరంగా భావించి, కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు వారి ఆరోగ్య సమస్యలకు తగు వైద్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) కే శ్రీనివాస రావు, డిజిఎం పర్సనల్స్ ధన్ పాల్ శ్రీనివాస్, పి.వేణుగోపాల్ రావు, డివై.సిఎంఓ జి.సునీల, డివై.పిఎం లు బి.గట్టు స్వామి, డి. నాగేశ్వర రావు, సీనియర్ పి.ఓ సంతోష్ కుమార్ లు మరియు మెడికల్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్ కొరకు ఎంపిక అయిన వైద్యులు పాల్గొన్నారు.

# ఎస్సి కాలనీ చుట్టూ వరద నీరు

## కిన్నెరసాని అధికారుల మొండి వైఖరి



**బూర్గంపహాడ్, జూలై 27 (మనం న్యూస్):** కిన్నెరసాని ప్రాజెక్టు అధికారులు ఒక్కసారి గా 12 గేట్లు ఎత్తడం తో బూర్గంపహాడ్ గ్రామం లో ఎస్.సి. కాలనినీ, కోల్లు చెరువు ని వరద నీరు చుట్టుముట్టింది. ఒక్కసారిగా బయఆందోళన తో లబోదిబోమంటూ ప్రజలు బయటకు వచ్చారు. తహశీల్దార్ భగవాన్ రెడ్డి ప్రజలకు ధైర్యం చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఎంపిఓ సునీల్, స్థానిక సర్పంచ్ స్వప్న అప్రమత్తం చేశారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి

**– రైతులు పొలం పనులకు వెళ్లొద్దు -- పిల్లల్ని బయటిక పంపొద్దు**
**– అత్యవసమైతేనే బయటికి రావాలి : – మహబూబాబాద్ కలెక్టర్ కే.శశాంక**



**మరిపెడ, జూలై 27(మనం న్యూస్):** భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందరాదని, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తారని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం ఆయన మరిపెడ మండలంలోని పురుషోత్తమయా గూడెం వద్ద ఆకేరు నదీ ఉధృతని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండి నివేదికలు అందించేందుకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, ఇరిగేషన్, ఫైర్ అధికారులకు విధులు కేటాయించి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. వ్యవసాయ పనులు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పశువులు, గొర్రెలు, మేకలను మేతకై విడిచి పెట్టరాదని కాపరులకు తెలియజెప్పారు. మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లరాదన్నారు. విద్యుత్ స్తంభాలను తాకరాదని, తడిసిన మట్టిగోడలకు దూరంగా ఉండాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను, శిథిలావస్థకు చేరిన ఇండ్లలోని ప్రజలను 300 మందిని, సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వైద్యాధికారులు అందుబాటులో ఉంటారని, ఆరు మాసాలు దాటిన గర్భిణీ స్త్రీలను సకాలంలో వైద్యం అందించేందుకు పి.హెచ్.సి.లకు తరలించాలని అదేశించామన్నారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రాకూడదని, వరద ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బారి కేడ్స్ దాటి లోనికి వెళ్లరాదన్నారు. దారిమళ్లిస్తున్న దృష్ట్యా ప్రజలు సహకరించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో ధన్సింగ్, ఎస్ఐ దూలం పవన్ కుమార్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, తదితరులున్నారు.

# జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు

**కెవిపిఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక సంఘాలు**




**మహబూబాబాద్ జూలై 27 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కొనసాగిస్తామని కెవిపిఎస్ నాయకులు హెచ్చరించారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పెరమళ్ళ జగన్నాథం భవన్లో కెవిపిఎస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం వచ్చిన జీవో నెంబర్ 60ని పకడ్బందీగా అమలు చేసి కార్మికులపై పని భారం పెంచే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలనికనీస వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ జేఏసీని చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కెవిపిఎస్ ఇరవై రోజులుగా కార్మికులను పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని కోరారు. ఎండా వాన చలిలో ఆరుగాలం కష్టపడి పల్లెల్లో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల అత్యధికులు దళితులు కావడం వల్లే ప్రభుత్వం వివక్ష పాటిస్తుందన్నారు జీవో నెంబర్ 51 ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులకు పని భారాన్ని పెంచడం సరైంది కాదన్నారు ₹వేతనాలు పెంచమంటే పని భారం పెంచుతారా అని ప్రశ్నించారు ప్రమాదవశాత్తు కార్మికులు మరణించిన కనీస ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు కనీస ప్రాథమిక హక్కుగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం అన్యాయమన్నారు. కరోనా వంటి కష్టకాలాల్లో ప్రజల ప్రజలని తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి ఆదుకున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం సరైనది కాదన్నారు కేంద్ర బిజెపి సర్కార్ నేడు టెంట్ల వద్ద మద్దతు ఇచ్చినప్పటికీ అసలు కార్మికుల ప్రాథమిక హక్కులను కాల రాసి కార్పొరేట్లకు ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్లకు మేలు చేస్తుందన్నారు 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిన ఘనత బిజెపి సర్కార్ దేనని విమర్శించారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిపి జేఏసీ ని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలూత్ సాయికుమార్ పిఎన్ఎం నాయకులు కొమ్ము శ్రీనివాస్ కెవిపిఎస్ నాయకులు చీపిరి యాకయ్య మందుల మహేందర్ మచ్చ వెంకటేశ్వర్లు సూర్యప్రకాష్ కాగితపు రాజు మిగతా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే మోడీ సంకల్పం



**తొర్రూర్, జూలై 27 (మనం న్యూస్):** దేశవ్యాప్తంగా 2.5 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభం, 8.5కోట్ల మంది రైతుల ఖాతాలో కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 17వేల కోట్ల రూపాయలు జమ చేస్తున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఉపన్యాసం స్థానిక కిసాన్ సమృద్ధి కేంద్రంలో రైతులతో కలిసి లైవ్ ప్రసారం వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు.రైతుల కోసం కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఈరోజు 2.5 లక్షల కేంద్రాలను ప్రారంభం చేసి రైతులకు ఎరువులు,విత్తనాలు కొరత లేకుండా చేస్తున్నారు అని తెలిపారు.రైతులకు సల్ఫర్ పూతతో కూడిన నాణ్యమైన యూరియా ను అందిస్తున్నారని తెలిపారు.రైతులపై ఆర్థిక భారం పడకుండా పెద్ద ఎత్తున సబ్సిడీ ని ఇస్తూ రైతులను ఆదుకుంటున్నారని తెలిపారు.గతంలో కాంగ్రెస్ హయాంలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి క్యూలో నిలబడి ఎదురు చూసేవారు అని,కానీ నేడు నరేంద్ర మోడీ రైతులకు ఎరువుల కొరత లేకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొని అందరికీ ఒకే విధంగా భారత్ బ్రాండ్ పేరుతో సల్ఫర్ పూతతో కూడిన నాణ్యమైన యూరియా ను అందిస్తున్నారని,నానో యూరియా ను అందిస్తున్నారని తెలిపారు.రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపి రైతును రాజు చేయడమే మోడీ సంకల్పం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్,నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆదుకున్న రెడ్ క్రాస్ సొసైటీ



**కేసముద్రం, జూలై 27(మనం న్యూస్):** గురువారం రోజున తాళ్లపూసపల్లి గ్రామంలో భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన మాద శ్రీను, కందుకూరు ఉప్పలమ్మ, నకరికంటి లచ్చమ్మ లకు రెడ్ క్రాస్ సంస్థ మహబూబాబాద్ ఆధ్వర్యంలో వాటర్ ప్రూఫ్ పైకప్పు (ప్లాస్టిక్ కవర్ )ను, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను అందజేసినారు. వారి వెంట గ్రామ సర్పంచి రావుల విజిత రవిచంద్ర రెడ్డి ఉన్నారు. ఆపదలో ఆదుకున్న సంస్థలకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర కమిటీ మెంబర్ రావుల రవిచౌదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నెహ్రూ నాయక్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి....

**మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**



**తొర్రూర్, జూలై 27 (మనం న్యూస్):** వర్షాలు పడుతున్నందున్న పట్టణ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి..అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య. వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి కమిషనర్ పీ సరస్వతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వలన రోడ్లపై చెట్లు జెసిబి సహాయంతో క్లియర్ చేయించమన్నారు. ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం రాకుండా క్లియర్ 13వ వార్డులో కూలిపోయే పరిస్థితిలో ఉన్న నివాసం ఉంటున్న వాళ్లను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 12వ వార్డులో ఉంటున్న 21 కుటుంబాలను ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కు వారికి వసతి సదుపాయం భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లను జెసిబి సహాయంతో కూల్చివేశామన్నారు. -- వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ చెబుతుంది...రైతులు, ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు.రైతు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దు.... వర్షం పడుతున్నప్పుడు కరెంట్ పోల్స్ కానీ మిగతా ఎలక్ట్రిక్ పోల్స్ కానీ ముట్టుకోకండి అని రైతులకు తెలిపారు... రైతులు వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండొద్దు అని సూచించారు...మరి ముఖ్యంగా,కరెంటుకు సంబంధించిన ఎలాంటి వస్తువులను తడిచేతులతో ముట్టుకోవద్దని చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్లు భూసాని రాము. తుణం రోజా సంగీత రవి. యమునా జంపా.సునీత జైసింగ్. గజానంద్. అలివేలు. దొంగరి రేవతి శంకర్. నాగజ్యోతి నాగరాజు. గూగులోత్ శంకర్. కొలుపుల శంకర్. బిజ్జాల అనిల్ మాధవి. కో ఆప్షన్స్. గుండాల యాకాంత నరసయ్య. కుర్ర కవితా శ్రీనివాస్. మహమ్మద్ జలీల్. జలకం శ్రీనివాస్. సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్. వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ అప్ తొర్రూరు సేవా తరణి ఆధ్వర్యంలో పునరావాస కేంద్రంలో అన్నదానం

**తొర్రూరు, జూలై 27 ( మనం న్యూస్):** తొర్రూర్ మున్సిపాలిటీ .బీరప్ప నగర్ గత మూడు రోజులగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు తొర్రూరు చెరువు నిండడంతో పక్కనే ఉన్నటువంటి బీరప్ప నగర్ లో 10 నుంచి 15 కుటుంబాలు నీటిలో వారి ఇల్లు మునిగిపోవడంతో పునరావాసం కింద ముదిరాజ్ కమిటీ హాల్ లో ఉన్నటువంటి ఆ కుటుంబాలకు లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరణి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేశారు...ఈ కార్యక్రమంలో. నాగవాణి శైలజ శ్రీదేవి సరీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నవారు.

